
https://vijayamdaily.com

# విజయం

అక్షర సమరానికి నాంది..

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

పేజీలు : 12 ఆదివారం సెప్టెంబర్ 03 2023 https://vijayamdaily.com





## ఖమ్మం కలెక్టరేట్‌కు

# కొత్త శోభ

- సోలార్‌తో విద్యుత్ ఉత్పత్తి 3లో..
- రూ.1.58 కోట్లతో సోలార్ పార్కింగ్ షెడ్ లు
- మొట్టమొదటి ప్రయోగం సక్సెస్
- ప్రారంభించిన రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర, కలెక్టర్

# ఖమ్మంలో కృతిశెట్టి



- అట్టహాసంగా షాపింగ్ మాల్ ప్రారంభించిన సినీనటి కృతిశెట్టి.. మంత్రి పువ్వాడ 3లో..
- సందడి చేసిన జబర్దస్త్ టీమ్
- సరికొత్త హంగులతో ఖమ్మంలో రెండవ బ్రాంచ్ ప్రారంభం
- భారీగా తరలివచ్చిన అభిమానులు



## దోస్త్ మేరా

# దోస్త్..

## కదిలిన నేతలు..కలిసిన మనసులు

- అలింగనం..అభయ 'హస్తం'
- తుమ్మల ఇంటికి పొంగులేటి
- కార్యకర్తలకు అభయ'హస్తం'మేనా..?



ఇద్దరు దోస్తులు కలిసింద్రూ.. అలింగనం చేసుకున్నరు.. మస్తు ముచ్చట్లు పెట్టింద్రు.. మనుసు విప్పి మాట్లాడుకున్నరు..మా దోస్త్ మీరే సార్ అంటూ పొంగులేటి అంటూ..మనమిద్దరం ఒక్కటే అంటూ తుమ్మల సరదాగా అనుకున్నరు.. ఒకరినోకరు పలకరించుకున్నరు..మా అందరికి మీరే అభయ 'హస్తం' కావాలి సార్ అంటూ పొంగులేటి అంటే, మనకే జనం అభయమివ్వలంటూ తుమ్మల చెప్పడంతో నవ్వులతో పులకరించింది.. రండీ సార్.. కలిసి నడుద్దాం.. 'చేయ్యి'కలుపుద్దాం.. కదనరంగంలోకి దుంకుదాం.. కారు టైర్లను పంచర్ చేద్దాం అంటూ పొంగులేటి తుమ్మలను ఆహ్వానిస్తుంటే.. కారు సంగతి ఖమ్మం ప్రజలు చూస్తరంటూ షెటర్లతో కార్యకర్తలో పుల్ జోస్ నింపింద్రూ.. ఖుషిఖుషీగా సాగిన దోస్తుల కలియక.. రాష్ట్రంలో రాజకీయ వాడివేడిని తలపించింది.. రాజకీయం రసవత్తరంగా మారింది..

2లో..



- తల్లి స్ఫూర్తితోనే రాజకీయాల వైపు
- నియోజకవర్గంలో కలియతిరుగుతున్న ఎమ్మెల్యే తనయ
- ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు
- సీటు కోసం పట్టుపడుతున్న తెలంగాణ సోదరి
- సేవే లక్ష్యమంటున్న యంగ్ లీడర్
- మస్తు యూత్ ఫుల్ ఫాలోయింగ్ 6లో..

## 'పినపాక'లో

# 'సూర్య'

### హాట్ సీట్‌గా మారిన పినపాక(ఎస్టీ) నియోజకవర్గం

### సేవా కార్యక్రమాలు, దానధర్మాలతో ఇప్పటికే ప్రజల్లోకి

ఎమ్మెల్యే తనయుడు.. యువనాయకుడు.. రాజకీయాల్లో అఆ..పొల్లులు లు కూడా తెలయని ఆ యంగ్ లీడర్.. అమ్మ ఆశీర్వాదంతో అడుగులేస్తున్నాడు.. అందర్ని కలుస్తు. అందర్ని కలుపుకుంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందర్ని అకట్టుకునే పనిలో నిమగ్నమైయ్యాడు.. అద్భుతమైన సేవా కార్యక్రమాలతో ప్రపంచస్థాయలో గుర్తింపు తెచ్చుకుంటున్న తల్లి అడుగు జాడల్లో నడిచే ప్రయత్నం చేస్తున్నాడు..యువతకు భరోసానిస్తూ, పేదలకు బాసటగా ఉంటూ జనం గుండెల్లో నిలిచే ప్రయత్నంలో నిమగ్నమైయ్యడు.. నమ్మిన వారి కోసం నా శక్తినైన దారపోస్తానంటూ అసక్తికర మాటలతో అదివాసుల మనుసులో దూరిపోతున్న ఆ యంగ్ లీడర్ ఆ సీటు కోసం తపిస్తున్నట్లు కనిపిస్తోంది.. అమ్మ ఆశీర్వాదం.. అమ్మకు సోదరుడైన అగ్రనేత దీవెనలతో ఎమ్మెల్యే టిక్కెట్ రేసులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది..? ఇంతకు ఎవరా..? యంగ్ లీడర్..? ఏ నియోజకవర్గంపై కన్నేశాడు..? ఎవరి అండతో రాజకీయాలు చేస్తున్నాడు..? విజయం ప్రతినిధి అందించే ప్రత్యేక కథనం చదవండి..

# దోస్త్ మేరా..దోస్త్

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

సీనియర్ రాజకీయవేత్త తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిశారు. ఖమ్మం



నగరంలోని గొల్లగూడెం వద్ద ఉన్న తుమ్మల నాగేశ్వరరావు క్యాంఫ్ కార్యాలయానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు తన అనుచర ముఖ్యనాయకులు కలిసి వెళ్లారు. దాదాపు నాలుగేళ్ల తర్వాత వీరిద్దరూ కలుసుకోవడంతో చూడంగానే ఇద్దరూ ఆత్మీయంగా హత్తుకున్నారు. అలింగనం చేసుకున్నారు. ముందుగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావుకు బుకే ఇచ్చి శాలువతో సన్మానం చేయగా, ఇంటికి వచ్చిన పొంగులేటికి తుమ్మల నాగేశ్వరారవు శాలువతో ఘనంగా సన్మానం చేశారు. పరస్పర పలకరింపులతో తుమ్మల నివాసం సందడిగా మారింది. వారిద్దరు కొద్ది సేపు [illegible]రు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. వెల్ కమ్ సార్.. మీరే మాకు అభయ హస్తం అంటూ తుమ్మలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. మనకే వీళ్లందరి అభయం కావాలంటూ తుమ్మల చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీలోకి వస్తే కలిసి పనిచేద్దాం సార్.. కదనరంగంలోకి దూకి కారు గుర్తును ఖమ్మం నుంచి తరిమేద్దాం సార్ అంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మలను కోరగా కారు సంగతి ఖమ్మం ప్రజలు చూసుకుంటరు అంటూ షెటేర్ వేయడంతో తుమ్మల నివాసంలో ఉన్నవారందరు నవ్వుకున్నారు. పరస్పర చమత్కారాలతో తుమ్మల నివాసం సందడిగా మారింది..

## అసక్తి కరంగా మారిన కలియక

ఉత్తర ధృవం,దక్షణ ధృవంగా ఉన్న ఇద్దరు నేతలు కలుసుకోవడం ఖమ్మంలో అరుదైన దృశ్యంగా మారింది%ెూ%తుమ్మల ఇంటికి ఖమ్మం మాజీఎంపీ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో-చైర్మన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెళు తున్నారని విషయం ఆసక్తికర పరిణామంగా మారింది%ెూ%వీరి కలయిక చూసేందుకు అనేక మంది అభిమానులు ,మీడియా ప్రతినిధులు ఖమ్మంలోని గొల్లగూడెంలో తుమ్మల నివాసానికి చేరుకున్నారు. తుమ్మల,పొంగులేటి పాత మిత్రులే అయినా, గత నాలుగు సంవత్సరాల నుంచి వారు ఇక్కడో, అక్కడో కలిసినప్పటికీ ఎడమొఖం,పెడమొఖంగా పొడిపొడి మాటలు మాత్రమే వారి మధ్య ఉండేవి %ెూ% ఇద్దరు బీఆర్ యస్ లో ఉన్నప్పటికీ వారి మధ్య సంబంధాలు అంతంతమాత్రమే %ెూ% బీఆర్ యస్ కు దూరమైనా పొంగులేటి ఆరు నెలలు ఆలోచనలు చేసి ఎట్టకేలకు జులై లో కాంగ్రెస్ లో చేరగా ,తుమ్మల ఇటీవలనే బీఆర్ యస్ కు బైచెప్పి కాంగ్రెస్ కు దగ్గర అవుతున్న సందర్భంలో వీరి కలయికకు ప్రాధాన్యత ఏర్పడింది%ెూ%తుమ్మల ఇంటికి వచ్చిన పొంగులేటిని మర్యాద పూర్వకంగా ఆహ్వానించినా తుమ్మల శాలువాతో సత్కరించారు . పొంగులేటి కూడా తుమ్మలకు బొకే అందించి శాలువాతో సత్కరించి కాంగ్రెసులోకి రావాలని సాదరంగా ఆహ్వానించారు..వారి మధ్య జరిగిన సరదా సంభాషణ నవ్వులు పూవించింది%ెూ%. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో వీరివురి నేతల కలయిక కీలక పరిణామంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

## తుమ్మల నా దోస్త్.. తుమ్మల బలమేంటో ప్రజలకు తెలుసు: పొంగులేటి

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నా దోస్త్.. ఆయన బలమేంటో ఖమ్మం జిల్లానే కాదు.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలుసని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తుమ్మల నివాసంకు వచ్చిన ఆయన అక్కడ ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆయనకు ఎన్నో ఏళ్ల రాజకీయ అనుభవం ఉంది. ఏ పార్టీలో ఉన్నా తుమ్మల ప్రజల కోసం చిత్తశుద్ధితో పని చేస్తారని, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తారని కొనియాడారు. అనుకున్న లక్ష్యం కోసం తపించే నాయకుడు తుమ్మల అని, అంతటి నిజాయతీ రాజకీయ వెత్తను వదులుకోవడమే ఓ నేరమన్నారు. ఇప్పటికే తుమ్మలను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కలిశారని%ెూ% తుమ్మలను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారన్నారు. ఇలాంటి నాయకుడ్ని వదిలిపెట్టుకున్నబీఆర్ఎస్ పార్టీకి ప్రజలు బుద్ది చెప్పడం ఖాయమన్నారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా కేసీఆర్, బీఆర్ఎస్ పద్ధ[illegible]. కొన్ని శక్తులు పోమనలేక పొగపెట్టి తమను బయటకు పంపిస్తున్నారు. మీ మీద్దరం కూడా అదే కోవలోకి వస్తాం..తనకు చేసిన విధంగానే తుమ్మలను కూడా అవమానాలకు గురి చేశారని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ను వీడిన తర్వాత కాంగ్రెస పార్టీలో చేరే ముందు తాను తన అనుచరులు, మద్దతుతారులతో చర్చించానని%ెూ% వారందరి సూచనల మేరకే కాంగ్రెస్ లో చేరానని పొంగులేటి చెప్పారు. తుమ్మల కూడా వారి అనుచరులతో మాట్లాడి, ఆయన నిర్ణయాన్ని ప్రకటిస్తారని తెలిపారు. బీఆర్ఎస్ కు బలం లేని ఖమ్మం జిల్లాలో తుమ్మల లాంటి వ్యక్తులు పార్టీ బలోపేతానికి కృషి చేసారని అన్నారు. సీఎం అపాయిట్ మెంట్ కూడా దొరకని పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు.

## కార్యకర్తల అభిప్రాయమే నా అభిమతం: తుమ్మల నాగేశ్వరరావు..

కాంగ్రెస్ లోకి తనను ఆహ్వానించడానికి వచ్చిన పొంగులేటి ధన్యవాదాలు తెలిపారు మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. కార్యకర్తల అభిప్రాయాల మేరకు తన నిర్ణయం ఉంటుందన్నారు. తనకు ఏ అవకాశం వచ్చిన జిల్లా అభివృద్ధి కోసం పని చేశానని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడం కోసమే తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని స్పష్టంగా చెప్పారు.

# తైతక్కలు ఆడితే ప్రజలు నమ్ముతారా..?

- అర్బన్ మండలానికి కాంగ్రెస్ ఏం చేసింది..?
- టక్కుటమారా మాటలకు ప్రజలు మోస పోరు
- కాంగ్రెస్ పై మండిపడిన మంత్రి పువ్వాడ
- ఈర్లపూడి అభివృద్ధి లో నెంబర్ వన్
- రూ.3.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పువ్వాడ

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

అర్బన్ మండలంలో నాటి ప్రభుత్వాలు ఏం చేసినయ్..? ఎవరైనా చేసిన వారు ఉన్నారా..? టక్కు టమార గోకర్ణ, గజకర్ణ విద్యలు ప్రదర్శిస్తే ప్రజలు నమ్ముతారా..? ఇక్కడికి ఒకాయన వచ్చి డాన్సులు చేసి పోయిండు..? ఆయన పరిపాలనలో అర్బన్ మండలానికి ఏం చేసిండు..? రా ప్రజల్లోకి వచ్చి చెబుదాం.. ఈ మండలానికి ఏం చేసినవో నువ్వు చెప్పు.. నేను చెబుతా..? తైతక్కలు ఆడితే ప్రజలు నమ్ముతారా..? అంటూ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ నేతలపై మండిపడ్డారు. రఘునాధపాలెం మండలం ఈర్లపుడి గ్రామంలో రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు.ఈ మేరకు రూ.3.45 కోట్లతో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసేందుకు వచ్చిన మంత్రి పువ్వాడ కు బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. రోడ్ షో ద్వారా గ్రామంలో పర్యటించి ఆయా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈర్లపుడి గ్రామం నుండి లచ్చిరాం తండా వరకు రూ.1.78 కోట్లతో బిటి రోడ్డు రెన్యువల్, ప్రత్యేక మరమ్మతుల నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. ఈర్లపుడి నుండి దొనబండ వరకు రూ.1.22 కోట్లతో బిటి రోడ్డు రెన్యువల్, ప్రత్యేక మరమ్మతుల నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. గ్రామంలో సీఎస్ఆర్ ట్రాన్స్ కో నిధులతో రూ.14 లక్షలతో డొంక రోడ్లను మట్టి రోడ్లు గా మార్చిన రోడ్లను ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సుడా నిధులతో ఈర్లపుడి గ్రామ సెంటర్లలో రెండు చోట్ల ఎర్పాటు చేసిన హై మాస్ట్ లైట్ ను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఎస్ డీఎఫ్ నిధులు రూ.10 లక్షలతో నిర్మించనున్న ఐదు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు.గ్రామంలో ఈజీఎస్ నిధులు రూ.25 లక్షతో నిర్మించిన 10సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో



వారు మాట్లాడారు.. రఘునాధపాలెం మండలంలో ఇప్పటి వరకు కనివిని ఎరుగని రీతిలో రూ.250 కోట్లు ఒక్క మండలంలో మంజూరు చేశామని, నిధులను వరద లాగే పారించడం ద్వారానే ఇంత అభివృద్ధి సాధ్యమైంది. తండాలో ఉన్న ప్రతి రోడ్డును సీసీ రోడ్లు గా మార్చిన.. సీఎస్ఆర్ ట్రాన్స్ కో నిధులు రూ.4.40 కోట్లతో డొంక రోడ్లన్నీ విస్తరించి మట్టి రోడ్లుగా మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. మండలంలో ఉన్న పోడు భూములకు పట్టాలు ఇచ్చినం.. రూ.99,999 వెలు ఉన్న రైతు రుణాలను మాఫీ చేసినం.. ఇది కదా కేసీఅర్ కి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని అన్నారు. ప్రతి గ్రామాల్లో చెరువులు బాగు చేసుకున్నం.. కాంగ్రెస్ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి రైతులకు 24 గంటలు విద్యుత్ ఇవ్వొద్దు అన్న రేవంత్ రెడ్డి కావాలా..? నిరంతరం విద్యుత్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాలా అని అన్నారు. మనకు ఇష్టం వచ్చినప్పుడు నీళ్ళు పెట్టుకునే అవకాశం కల్పించిన కేసీఅర్ ని మళ్ళీ హ్యాట్రిక్ కొట్టే విధంగా బీఆర్ఎస్ ని గెలిపించుకోవాలని అని స్పష్టం చేశారు. స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతుంటే అందులో 50 సంవత్సరాలు మీరే పాలించారు.. ఎం చేశారో గుండెల మీద చెయ్యి వేసుకొని చెప్పాలి.. తట్టాడు మట్టి పోయ్యలే.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చినంక కోట్ల రూపాయల నిధులు పారించి ఇంత అభివృద్ధి చేసినమన్నారు. అర్బన్ మండలంగా ఉన్న సమయంలో ఎం చేసింది కాంగ్రెస్... నేను ఎమ్మెల్యే గా అయిన తరువాతేగా గెజిట్ నోటిఫికేషన్ వేయించి రఘునాథపాలెం మండలంగా పేరు పెట్టి ఒక్కొక్కటి సాధించుకున్నామని, మండల గిరిజనులు బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని, గడచిన 10ఏళ్ల నుండి నిత్యం వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే పని చేశామని ఇంకా మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే మధన్ లాల్, డిసిసిబి ఛైర్మన్ కురాకుల నాగభూషణం, సుడా చైర్మన్ విజయ్ కుమార్, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత, వైస్ చైర్మన్ అఫ్జల్, ఎంపిపి గౌరీ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరు నాయక్, ఎంపిటిసి జానకిరాం, మధన్, వెంకటేశ్వర్లు, చిట్టెం నరసింహారావు, మద్దినేని వెంకటరమణ, కుర్రా భాస్కర్ రావు, పిన్ని కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్‌కు కొత్త శోభ

**ఖమ్మం, సెప్టెంబర్ 2(విజయంన్యూస్):**

**ఖమ్మం కలెక్టరేట్ కు కొత్త శోభ వచ్చింది.. దేశంలో ఎక్కడ లేని విధంగా కలెక్టర్ కార్యాలయంకు విద్యుత్ సరఫరా అందించేందుకు గాను పూర్తి స్థాయిలో సోలార్ విద్యుత్ ప్రయోగం చేసి సూపర్ సక్సెస్ అయ్యారు. రూ.1.58 కోట్లతో అద్భుతమైన సోలార్ పార్కింగ్ షెడ్ లను నిర్మాణం చేయగా, శనివారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే**

దేశంలోనే ప్రప్రథమంగా ఖమ్మం జిల్లా నూతన కలెక్టరేట్లో రూ.1.58 కోట్లతో ఏర్పాటు చేసిన 200 కిలో వాట్ సామర్థ్యం కలిగిన సోలార్ పార్కింగ్ షెడ్ ను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఐడిఓసిలో అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్ కొరకు సోలార్ షెడ్ తోపాటు, 200 కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్, గ్రిడ్ కు అనుసంధాన ప్రక్రియను ఎంపి వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా కలెక్టర్ గౌతమ్ లు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో క్రొత్తగా నిర్మాణం చేసిన ఐడిఓసి లలో ఖమ్మం జిల్లాలో మొట్టమొదటగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మన ప్లాంట్ ను ఆదర్శంగా తీసుకుని నేడు పలు కలెక్టరేట్ లు ఖమ్మం విధానంను ఆచరిస్తున్నారని ఆయన



అన్నారు. 200 కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్ తో రోజుకు 800 నుండి 1000 యూనిట్ల పవర్ ఉత్పత్తి అవుతుందని, ఇట్టి ప్లాంట్ ఉత్పత్తి పవర్ ని ఐడిఓసి అవసరాలకు ఉపయోగించనున్నట్లు, ఐడిఓసి అవసరాలకు పోనూ మిగిలిన పవర్, గ్రిడ్ అనుసంధానంతో గ్రిడ్ కు వెళుతుందని, దీనితో విద్యుత్ నికర వినియోగానికి మాత్రమే బిల్లు వస్తుందని ఆయన అన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో నెలకు సుమారు 80 వేల నుండి లక్ష రూపాయల వరకు విద్యుత్ చార్జీల ఆదా అవుతుందని ఆయన తెలిపారు. మొత్తం 800 నుండి 1000 వాట్ల పవర్ రోజుకు ఐడిఓసి అవసరాలకు అందుబాటులోకి వస్తుందని అన్నారు. రూ. 53 కోట్లు నూతన కలెక్టరేట్ భవనం, ఫర్నీచర్ కోసం వెచ్చించినట్లు, రూ. 20 కోట్లతో భూ సేకరణ, రూ. 2 కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ ఇతర సదుపాయాలు, మొత్తంగా రూ. 75 కోట్లు నూతన కలెక్టరేట్ కు ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రజల అవసరాల కనుగుణంగా 10 జిల్లాలను 33 జిల్లాలుగా చేసుకున్నట్లు, క్రొత్త మండలాలు, రెవిన్యూ డివిజన్లు, 3 వేల పైచిలుకు నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటుచేసినట్లు ఆయన అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు పూర్వం 30 నుండి 40 మెగా వాట్ల సోలార్ పవర్ ఉండగా, ఇప్పుడు 5300 మెగా వాట్లకు చేరుకుందన్నారు. అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. అత్యధిక పర్ క్యాప్ట, అత్యధిక వరి దిగుబడి, 100 శాతం సురక్షిత త్రాగునీరు, మిషన్ కాకతీయ తో భూగర్భ జలాల పెంపుమల్లన్న సాగర్, సీతారామ ప్రాజెక్టులతో ఆయకట్టు సస్యశ్యామలం, కరువు కాటకాలను తట్టుకొని నిలబడే స్థాయికి రాష్ట్రం చేరుకుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు 70 శాతానికి పైగా ఫిట్మెంట్ తో దేశంలోనే అత్యధిక వేతనాలు పొందుతున్నారన్నారు. ఆర్టీసీ లో 43 వేల ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించామని, జూనియర్ పంచాయతీ అధికారుల క్రమబద్ధీకరణ, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేసుకున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ప్రభుత్వం ముందుకు వెళు తుందన్నారు. ప్రభుత్వం, ఉద్యోగులది పేగు బంధం అని, ఉద్యోగులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, పీఆర్సీ ఇస్తామని, ఆలస్యమయితే ఐఆర్ మంజూరు చేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ, అభివృద్ధి, సంక్షేమం లో దేశంలో తెలంగాణ ఆదర్శంగా నిలిచిందన్నారు. పాలన ప్రజల ముంగిట్లోకి తెచ్చిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ ఉద్యోగుల పాత్ర ఎంతో ఉందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, 200 కిలో వాట్ సామర్థ్యం గల సోలార్ ప్లాంట్ సర్ ప్లస్ గ్రిడ్‌కి అనుసంధానం చేసినట్లు తెలిపారు.




నెట్ మీటరింగ్ సిస్టం ద్వారా గ్రిడ్ నుండి నూతన కలెక్టరేట్ అవసరాలకు పోనూ మిగతా పవర్ గ్రిడ్ లో జమ అవుతుందని, వాడుకున్న దానికి మాత్రమే బిల్లు వస్తుందని ఆయన అన్నారు. నూతన కలెక్టరేట్ గ్రీన్ బిల్డింగ్ గా మారుతుందని, ఉద్యోగుల వాహనాలకు నీడ వస్తుందని ఆయన అన్నారు. ప్లాంట్ ఏర్పాటుకు పెట్టిన పెట్టుబడిని 5 సంవత్సరాల్లో తిరిగి పొందవచ్చని ఆయన తెలిపారు. 20 ఎకరాల నూతన కలెక్టరేట్ కు ఫెన్సింగ్ నిమిత్తం ఎంపీ ల్యాడ్ నుండి 40 లక్షలు, సిసి కెమెరాల ఏర్పాటుకు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తన నిధుల నుండి రూ. 10 లక్షలు మంజూరు చేశారని ఆయన అన్నారు. సుడా నిధులు రూ. కోటితో గ్రీనరీ ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, సీఎం దూరదృష్టితో కలెక్టరేట్ ల నిర్మాణం చేశారన్నారు. ఒకే గొడుగు క్రింద అన్ని శాఖల కార్యాలయాలతో ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. పరిపాలన సమర్థవంతంగా నడుస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతన కలెక్టరేట్ నిర్మాణానికి సహకరించి మంత్రి, ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే, సుడా చైర్మన్ లను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కృతిశెట్టి

**ఖమ్మం సెప్టెంబర్ 2(విజయంన్యూస్):**

ఖమ్మం నగంరలో సినితారాలతో పాటు బుల్లితారులు సందడి చేశారు.. ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డులోనూతనంగా ఏర్పాటు చేసిన దిచెన్నై షాపింగ్ మాల్ ను ప్రారంభించేందుకు సినీనటి కృతిశెట్టి, జబర్దస్ టీమ్ రావడంతో బైపాస్ ప్రాంగణం అభిమానులతో సందడిగా మారింది. వేలాధి మంది అభిమానుల నడుమ ఖమ్మంలో అడుగుపెట్టిన కృతిశెట్టి అభిమానులకు అభివాదం చేసింది.. ఇక జబర్దస్త్ టీమ్ అద్భుత హాస్యంతో నవ్వులు కురిపించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మంలో అదునాతన హంగులతో సరికొత్తగా రూపుదిద్దుకున్న ది చెన్నై షాపింగ్ మాల్ అట్టహసంగా ప్రారంభమైంది.ఖమ్మంలోని బైపాస్ రోడ్డు కొత్త బస్టాండ్ సమీపంలో నిర్మించిన 17వ చెన్నై షాపింగ్ మాల్ షోరూమ్ ను ప్రముఖ సినీ నటి కృతిశెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్‌లు షోరూంను ప్రారంభించారు. శనివారం ప్రారంభ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సినీనటి కృతి శెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి అజయ్ కుమార్, షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్లు మర్రి



జనార్దన్ రెడ్డి, మర్రి వెంకటరెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, మర్రి జమునా రెడ్డి, మర్రి మధుమతి లు జ్యోతి ప్రజ్వలన చేసి షోరూం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. పట్టు ఫ్యాన్సీ శారీస్, ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్, మెన్స్ వేర్, జ్యూయాలరీ, పలు వస్త్ర అభరణాల విభాగాలను ప్రారంభించారు.

**చెన్నై షాపింగ్ మాల్‌ను ఆదరించండి: సినీనటి కృతిశెట్టి**

చెన్నై షాపింగ్ మాల్ ది బెస్ట్ షాపింగ్ మాల్ . ఖమ్మంలో రెండవ బ్రాంచ్, రాష్ట్రంలో 17వ షోరూం ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందని, అన్ని షోరూంలో కంటే నమ్మకమైన నాణ్యమైన సరసమైన ధరలకు లభించే వస్త్ర, అభరణాలు చెన్నై షాపింగ్ మాల్ లోనే లభిస్తాయని ప్రముఖ సినీనటి కృతిశెట్టి అన్నారు. మీ ఇంట జరిగే వేడుక ఏదైనా ఆ వేడుకకు గౌరవాన్ని తెచ్చే విధంగా వస్త్రాలు చెన్నై షాపింగ్ మాల్ లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. మీ ఆదరభిమానాలు నాకు ఎల్లకాలం ఉండాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని, అందుకు మీ ప్రేమ ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కృతిశెట్టి నూతన పట్టు వస్త్రాలను ప్రదర్శించారు. బంగారు, వెండి అభరణాలను ధరించి చూపరులను కనువిందు చేశారు. ఖమ్మం కు సినీనటి కృతిశెట్టి రావడంతో అభిమానులు భారీగా తరలివచ్చారు. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయింది. కేరళ కళాకారుల నృత్యాలు, జబర్దస్త్ టీం హాస్యవల్లరి అభిమానులను ఆకట్టుకున్నాయి. అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో పోలీసులు, ప్రైవేట్ టీమ్ బందోబస్తు నిర్వహించారు. అభిమానులకు అభివాదం చేసిన సినీతార కృతిశెట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ అభిమానమే మంచి హీరోయిన్ గా అవకాశం కల్పించిందని, సినీ ఇండస్ట్రీలో పేరు నిలిపిందన్నారు. మీ అందరి అభిమానం తన ఇలాగే ఉండాలని, అభిమానులు, ప్రజలు మెచ్చేలా సినిమాలు తీస్తానని అన్నారు. అందరు మెచ్చేలా చెన్నై షాపింగ్ మాల్ లో అద్భుతమైన అభరణాలు, పట్టు వస్త్రాలు ఉన్నాయని, మీ అందరు మెచ్చే విధంగా ధరలు కూడ ఉంటాయాని, అందరు అదరించాలని కోరారు.



vijayam_daily vijayam_telugu vijayam_news
విజయం

# కొత్తగూడెంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ..!



## పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

(కొత్తగూడెం-విజయంన్యూస్)

కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధి 5 వార్డులో గడప గడప కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, రాష్ట్ర నాయకులు ఊకంటి గోపాల్ రావు, తూము చౌదరి మాట్లాడుతూ తెలంగాణ వనరులను కల్వకుంట్ల కుటుంబం దోచుకుంటుంది అన్నారు. టీఆర్ఎస్ పాలనలో గల్లీకో బెల్ట్ షాపు తప్ప జరిగిన అభివృద్ధి ఏమి లేదన్నారు. ప్రస్తుతం హడావుడిగా మొదలు పెట్టిన అభివృద్ధి పనులన్నీ కమిషన్ల కోసం తీసుకున్నవని అన్నారు. సామాన్య కార్యకర్తను ప్రధాన మంత్రిని చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీ దేనని, గౌరవం దక్కాలి అన్న, ప్రజా సేవ చేయాలన్న కాంగ్రెస్ పార్టీ ఒక సరైన వేదిక అన్నారు. బిఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగడం లేదన్నారు.



మనం కొట్లాడి తెచ్చుకున్న ఈ తెలంగాణ రాష్ట్రం కేవలం కేసీఆర్ కుటుంబంనికి, కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా కుటుంబ సభ్యులకు మరియు వారి అనుచరులకు తప్ప పేదవాడికి లాభం ఏమి లేదన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం తథ్యం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, అర్హులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు,పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక చేయూత, మొదటి సంవత్సరమే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, రూ.500లకే గ్యాస్ సిలిండర్, చదువుకుంటున్న 18 సంవత్సరాల బాలికలకు ఉచిత స్కూటీ మరియు రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ లోని అంశాలను పూర్తిగా అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అయూబ్ ఖాన్, ప్రసాద్, చిమట నాగేశ్వరరావు, సతీష్, ఉదయ్ కుమార్, ఎండి గౌస్, శేఖర్, ఖలీల్, ఉమర్, 5 వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు సిద్ధం

### మార్గదర్శకాలను పాటించాలని సూచించిన కలెక్టర్

ఖమ్మం, సెప్టెంబర్ 2(విజయంన్యూస్):

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివో, ఎంపీఓ లతో క్రమబద్ధీకరణ పై కలెక్టర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాల సేవాకాలం పూర్తిచేసుకుని, వారి పనితీరు ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో 460 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఉండగా, 302 మంది నాలుగు సంవత్సరాల సేవాకాలం పూర్తి చేసిన వారు ఉన్నట్లు ఆయన తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నేతృత్వంలో, జిల్లా అటవీ అధికారి, పోలీస్ అధికారితో కూడిన కమిటీ విచారణ చేసి, ఇచ్చిన నివేదిక మేరకు క్రమబద్ధీకరణ చేయాల్సి ఉంటుందని అన్నారు. నివేదికలో పల్లె ప్రగతి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర, ఎంత ప్రగతి సాధించారు, గ్రామాల్లో రోడ్ల పరిశుభ్రత, మొక్కల పెంపకం, నర్సరీల నిర్వహణ, ఆస్తి పన్నుల వసూలు, చెత్త సేకరణ, పది శాతం గ్రీన్ బడ్జెట్ వినియోగం, జనన, మరణ ధ్రువీకరణల జారీ, పల్లె ప్రగతిలో చేపట్టిన అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని వంద మార్కులు కేటాయించినట్లు ఆయన అన్నారు. ఆయా అంశాలు, వారి ప్రగతి ద్వారా సాధించిన మార్కుల ఆధారంగా క్రమబద్ధీకరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ అప్పారావు, ఎంపిడివోలు, ఎంపీఓ లు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణిలో బీపీ నాయక్ విస్తృత పర్యటన

(ఖమ్మం-విజయం న్యూస్):

మండలంలోని విస్తృత పర్యటనలు చేస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా అసెంబ్లీ బిజెపి నేత బీపీ నాయక్. కొత్తూరు తండా లకావత్ కిషన్ కుమార్తె యోగిత, రాఘవేంద్ర నాయక్ ల రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు అభినందనలు తెలిపారు. అనంతరం కోమట్ల గూడెం గాంధీనగర్ లో ఇటీవల గుండెపోటుతో మరణించిన మల్లెపూడి శ్రీను కుటుంబ సభ్యులను మరియు కొమ్ముగూడెం గ్రామంలోని అనారోగ్యంతో మరణించిన కల్తీ సీతారాములు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం కారేపల్లి మండల నాయకులతో సమావేశమై గుట్ట కింద గుంపు గ్రామంలో లిమేరా మిట్టి మేరా దేశ్‌లి కార్యక్రమంలో పాల్గొని మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ధనసరి శ్రీను, జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్య సుజాత, కల్తీ రాంప్రసాద్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుద్దుకూరి కార్తీక్, బిజెపి నాయకులు తురక నారాయణ, ధరావత్ వినోద్, తురక అనిల్, జ్యోతి,విజయ, రామారావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మరపురాని మనిషి వైయస్ఆర్...!

### - తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి
### - క్యాంపు కార్యాలయం, ఖానాపురంలో జరిగిన వైయస్ వర్ధంతి వేడుకలకు హాజరు

(ఖమ్మం-విజయం న్యూస్):

సామాన్య, మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషం, సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడ్డ వైయస్ఆర్‌ని మరవలేమని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. మరపురాని మనిషిగా యావత్తు రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్థంతిని పురస్కరించుకుని ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో, ఖానాపురంలో జరిగిన వేడుకల్లో పొంగులేటి పాల్గొన్నారు. వైయస్ చిత్రపటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వైయస్ఆర్ ముఖ్యమంత్రి హోదాలో అనేక అభివృద్ధి,




సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టారన్నారు. ఆ పథకాల ద్వారా లక్షలాది మందికి లబ్ధి చేకూరిందని తెలిపారు. అదే తరహా అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఇప్పుడు కూడా అందాలంటే రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో ప్రజలు గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, కార్పొరేటర్ లు దొడ్డా నగేష్ యాదవ్, మలీదు జగన్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, ఎంపీపీ గోసుమధు, షేక్ ఇమామ్, బోడా శ్రావణ్ కుమార్, కీసర పద్మజా రెడ్డి, కొంగర జ్యోతిర్మయి, బాణాల లక్ష్మణ్, ఉపేందర్, రాధాకృష్ణ, చల్లా రామకృష్ణ రెడ్డి, వెనిగళ్ల నాగేశ్వరరావు, కలకోట శ్రీకాంత్, యువనేత గోపి తదితరులున్నారు.



# ఇల్లెందులో దూసుకెళ్తున్న కాంగ్రెస్..



**గడపగడపకు విస్తృత ప్రచారం**
**కోరంకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**
**స్వచ్ఛందంగా కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న ప్రజానికం**
**ఇల్లందు నియోజకవర్గంలో 'విజయం' ఏకపక్షమేనని భావిస్తున్న పరిశీలకులు**



ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ దూసుకుపోతుంది. ఇటీవలే కాంగ్రెస్ పార్టీలో చేరిన భద్రాద్రికొత్తగూం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్యకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. గడప గడప లో భాగంగా ఎక్కడికి వెళ్లినా మహిళలు హారతులు ఇస్తున్నారు. పురుషులు చేయ్యి కొడుతున్నారు.. జై కాంగ్రెస్..జై కోరం అని నినాదాలు ఇస్తున్నారు. ఆయనకు టిక్కెట్ అవకాశం వస్తే కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్కు విజయం ఏకపక్షమేనని పునరుద్ఘాటిస్తున్నారు. ఈ నేపథ్యంపై విజయం ప్రత్యేక కథనం...

(ఇల్లందు-విజయంన్యూస్): ఇల్లందు నియోజక వర్గం చరిత్ర పుట్ట విప్లవ పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు ఐదు దశాబ్దాలు ఏలాయి. ఆ తర్వాత టిడిపి, కాంగ్రెస్ విజయం సాధించాయి. ప్రస్తుత రాజకీయ నేపథ్యం ఏమిటంటే.. జిల్లా పరిషత్ చైర్మన్ కోరం కనకయ్య, మాజీ ఎంపీ శ్రీనివాస్ రెడ్డి రాజకీయ బందుత్వం కుదిరింది. వీరి స్నేహం మరింత బలపడింది. నియోజకవర్గం కార్యకర్తలు నాయకుల ప్రజల సూచన మేరకు కాంగ్రెస్ కు వెళ్లాలని ఒత్తిడి తెచ్చారు. శ్రీనివాసరెడ్డి ఏ పార్టీకి జై కొడితే అటేనని కోరం కనకయ్య శపథం చేశారు. అన్నట్టుగానే శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు .ఆయనతోపాటు కోరం కనకయ్య అదే బాటలో నడిచారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పరిషత్ చైర్మన్ కాంగ్రెస్ లో చేరడం విశేషం. పార్టీ పిలుపులో భాగంగా గడపగడపకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే కోరం కనకయ్య తన అనుచరులతో నియోజకవర్గ మొత్తం చుట్టేస్తున్నారు. ప్రతి గడపకు వెళ్లి కాంగ్రెస్ కు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ తరుణంలో ప్రజల నుంచి ఊహించని విధంగా స్పందన లభిస్తుంది. ఎక్కడికి వెళ్లిన డబ్బు చప్పులతో ఆ వీధికి ఆహ్వానిస్తున్నారు.మహిళలు హారతులు ఇస్తున్నారు. చిన్నారులు సైతం జై కోరం, జై కాంగ్రెస్ అంటూ నినాదాలు ఇస్తున్నారు. పలుచోట్ల పూల వర్షం కురిపిస్తున్నారు.



## దూసుకపోతున్న కాంగ్రెస్


ఇల్లెందు నియోజకవర్గంలో మొదటి వరకు స్తబ్దతగా ఉన్న కాంగ్రెస్ ఒక్కసారిగా బూసలు కొట్టే కోడె నాగు వలె ఒళ్ళు విరుస్తుంది. ఇప్పటి వరకు ఇల్లందు నియోజకవర్గంలో సరైన బలమైన నాయకుడు లేకపోవడం, కార్యకర్తలకు అండగా నిలిచే నాయకుడు లేకపోవడంతో కొంత స్తబ్ధత ఉందనేది నిజం.. నియోజకవర్గంలో డాక్టర్ రవి, చీమల వెంకటేశ్వర్లు, కామేపల్లి జడ్పీటీసీ లాంటి వారు పార్టీని నమ్ముకుని కష్టపడి నాయకత్వాన్ని నిలబెట్టారు. అయితే శ్రీనివాస్ రెడ్డి, కనకయ్యలు పార్టీ మారగానే ఇల్లెందు కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ లేని విధంగా బలం వచ్చినట్లు పలువురు చెబుతున్నారు. దీంతో రెక్కలొచ్చిన పక్షిగా ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పరుగులు పెడుతుంది. ఎక్కడ చూసినా జై కాంగ్రెస్ అంటూ నినాదాలు ఇస్తూ స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారు. రాబోయే రెండు నెలల్లో వివిధ పార్టీల నుంచి భారీగా ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వారందరితోటి సంప్రదింపులు జరిగినట్లుగా తెలుస్తుంది .ఈ పరిణామాన్ని బట్టి కాంగ్రెస్ ఒంటి చేతితో గెలుస్తుందని నియోజకవర్గం ప్రజానీకం అభిప్రాయపడుతుంది.

# ఓటర్ల పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి

## తనికెళ్లా హైస్కూల్ లో ప్రత్యేక ఓటర్ నమోదు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

**ఖమ్మం, సెప్టెంబర్ 2(విజయంన్యూస్):**

ఓటర్లకు సంబంధించి పెండింగ్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టర్ కొనిజర్ల మండలం తనికెళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎన్ని ఫారాలు స్వీకరించింది అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎన్ని డూప్లికేట్ ఓటర్లు ఉన్నది, ఓటుకు ఫోన్ నెంబర్ ట్యాగ్ చేసింది, పోలింగ్ కేంద్ర పరిధిలో ఎంతమంది ఓటర్లు ఉన్నది, ఎంత మంది 18-19 వయస్సు గల ఓటర్లు ఉన్నది, ఓటరు నిష్పత్తిలో ఎంత మంది ఉండాల్సింది అడిగి తెలుసుకున్నారు. కేంద్ర పరిధిలో ఉంటున్న విఐపి, వివిఐపిలు ఓటర్ల జాబితాలో ఉన్నది లేనిది చూడాలన్నారు. సెక్టార్ అధికారులు తమ తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల సందర్శన చేయాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్తను సేకరించే సానిటేషన్ వాహనాల ద్వారా స్పెషల్ క్యాంపేయిన్ డే ను గురించి ప్రజలకు తెలియజేసేలా వాయిస్ సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు. స్పెషల్ క్యాంపేయిన్ డే లు నిర్వహించే చోట బ్యానర్లను ఏర్పాటు చేయాలని, ఓటరు జాబితాలో ఫోటో, ఇతర మార్పులు ఉన్నట్లయితే వాటిని ఫామ్-8 ద్వారా ఓటర్లతో నమోదు చేయించేలా బిఎల్ఓ లు చర్యలు చేపట్టాలని తెలిపారు. బిఎల్ఓ రిజిస్టర్, ఓటర్ల నమోదు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. విఆర్ఏ లు బిఎల్ఓ లుగా ఉండి, ఇతర శాఖల్లో సర్దుబాటు అవగా, అట్టి వారి నుండి బిఎల్ఓ రిజిస్టర్లు, ఫారాలు క్రొత్త బిఎల్ఓ లకు అప్పగించేలా చర్యలు చేపట్టాలన్నారు. క్రొత్త బిఎల్ఓ లకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటుచేయాలన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికీ 18 సంవత్సరాలు నిండిబోయే



వారందరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. సెప్టెంబర్ 2, 3 తేదీల్లో పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి, పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు డ్రాఫ్ట్ ఫోటో ఎలక్టోరల్ హార్డ్ కాపీ, అన్ని రకాల ఫారాలతో అందుబాటులో ఉంటారని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా సెక్టార్ అధికారి బాలాజీ, బిఎల్ఓ లు, అధికారులు తదితరులు వున్నారు.

# 'పినపాక'లో 'సూర్య'..





(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

కమ్యూనిస్టు నాయకురాలు.. ప్రజల కోసం అడవి బాట పట్టి, ఉద్యమ వీరవనతిగా పేరుగాంచి, తిరిగి జనారణ్యంలోకి అడుగుపెట్టింది. నాయకులతో కలిసి రాజకీయ ప్రవేశం చేసింది. సీఎం హయాంలో టీడీపీలోకి అడుగుపెట్టిన ఆమె రాష్ట్ర లీడర్ తో కలిసి మరో పార్టీలో చేరింది.. ఎమ్మెల్యే గా గెలిచి, అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల మనసులను గెలుచుకుంది.. విమ్మర్శకులతో ప్రశంసలు అందుకున్న ఆమె ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. యూత్ లో యమ క్రేజ్ సంపాదించింది ఆమె.. ఇంతకు ఆమె ఎవరని అనుకుంటున్నారా..? అవునండీ మీరునకున్నది నిజమే తెలంగాణ ప్రజలందరు సోదరిగా భావించే సీతక్క.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం.. గిరిజనుల ఆత్మగౌరవాన్ని కాపాడటం కోసం తుపాకి పట్టి అడవులకు వెళ్లిన సీతక్క.. అడవుల్లో ఉంటూ తుపాకులతో పోరాటం చేస్తే గిరిజనులకు రాజ్యం రాదు.. ప్రజల్లోనే ఉంటూ ప్రజారాజ్యాన్ని నెలకొల్పాలనే లక్ష్యంతో జనజీవన స్రవంతిలోకి వచ్చిన సీతక్క ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సేవంటే ఏంటో స్వయంగా సేవ చూస్తూ ప్రజల మన్ననలను పొందింది లేడీ టైగర్ సీతక్క.. ఆమె అంటే ఇప్పుడు తెలియని వారంటూ లేరు.. ఆమె ఖండాంతరాలు దాటి విదేశాల్లో కూడా ప్యాన్స్ ఉన్నారంటూ నమ్మాల్సిందే.. పసుపు జెండాను చేత భూని రాజకీయ అడుగులేసిన సీతక్క మూడు రంగుల జెండాను చేతపట్టి అసెంబ్లీకి అడుగుపెట్టింది సీతక్క. అపదొచ్చిన అదుకుంటూ, అక్కా అంటే పలుకుతూ ప్రజల గోసను ప్రభుత్వానికి తీసుకెళ్లే విషయంలో సూపర్ సక్సెస్ అయిన మహిళా నేత సీతక్క. ఆమె సేవ చేయడంలో ఆమెకు ఆమె చాటి.. నేటి మహిళా ప్రజాప్రతినిధులే కాదు పురుషులంతా ఆమెను ఆదర్శంగా తీసుకుని సేవా కార్యక్రమాలు చేస్తున్నారు.. ఎమ్మెల్యే అయినప్పటికి అత్యంత సామాన్యురాలుగా గిరిజనులకు సేవ చేస్తున్న సీతక్క తన బాటలోనే పయనించాలనే తపనతో ఆమె తనయుడ్ని రాజకీయ అరగ్రేటం చేయిస్తోంది.. గిరిజన నియోజకవర్గాన్ని వెంచుకుని అడుగులేస్తున్న ఆమె.. తన తనయుడ్ని సైతం అసెంబ్లీకి తీసుకెళ్లాలనే తపనతో ప్రయత్నాలు ముమ్మరం చేసింది.. అందులో భాగంగానే ఆమె పక్క నియోజకవర్గాన్ని ఎంచుకుంది. అక్కడ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న ఎమ్మెల్యే సీతక్క.. ఆ నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను కలుపుకుని పోయే ప్రయత్నం చేస్తోంది..

## పినపాకపై సూర్య గురి

కాంగ్రెస్ పార్టీకి పూర్తి బలమైన నియోజకవర్గం పినపాక నియోజకవర్గం. ఈ నియోజకవర్గం చాలా సార్లు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. 2018 ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని గెలుచుకున్న ఈ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ గెలిచే అవకాశాలు ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి.. అయితే ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి సరైన [illegible] కరువైయ్యారు. కాంగ్రెస్ పార్టీకి లీడర్ గా ఉన్న రేగా కాంతారావు పార్టీ మారడంతో ఆ స్థాయి నాయకుడు లేకుండా పోయారు. ఇటీవలే పొంగులేటి తో కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మినహా అక్కడ సరైన లీడర్ కరువైయ్యారనే చెప్పాలి. ఈ క్రమంలో లేడీ డాన్ గా పేరుగాంచిన ములుగు ఎమ్మెల్యే సీతక్క తన కుమారుడు దినసరి సూర్యను పొలిటకల్ ఎంట్రీ కోసం పినపాక నియోజకవర్గాన్ని ఎంచుకుంది. ముందస్తుగానే ప్లాన్ చేసుకున్న సీతక్క గత రెండేళ్ల నుంచే తను నియోజకవర్గంలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు అందుబాటులో ఉంటూ పలు కార్యక్రమాల్లో పాల్గొంటూ వచ్చింది.. అంతే కాకుండా దినసరి సూర్య రాజకీయ ప్రవేశం కోసం అనేక సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్తున్నారు. ములుగు జిల్లాలోని అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన దినసరి సూర్య యువత మనసులను గెలుచుకున్నాడు. దీంతో యువతలో యమ క్రేజ్ సంపాదించిన దినసరి సూర్యను ఎమ్మెల్యేలు చేయాలని ఆలోచనతో సీతక్క తమ పక్క నియోజకవర్గమైన పినపాకపై గురి పెట్టింది. ఈ నియోజకవర్గంలో దినసరి సూర్యని పోటీ చేయించేందుకు సీతక్క ప్రయత్నాలు షురూ చేసిందనే ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది. అందులో భాగంగానే దినసరి సూర్య పినపాక నియోజకవర్గాన్ని తనకు అవకాశం కల్పించాలని పీసీసీకి టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అంతకంటే ముందుగానే నియోజకవర్గంలో ముమ్మరంగా పర్యటిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలు చేస్తూనే ఉన్నారు.. ధనసరి సూర్యతో కలిసి నడిచేందుకు యువత ఉత్సాహం చూపుతున్నారు. అనేకమంది యువకులు పార్టీలకు అతీతంగా సూర్య చేపడుతున్న పలు కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సూర్య సైతం నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లోనూ పలు సామాజిక, సేవా కార్యక్రమాలతో దూసుకు పోతున్నారు. సూర్యకే టికెట్ ఖాయమ న్నట్లుగా ఆయన కార్యక్రమాలు ఉంటున్నాయని చర్చ జరుగుతోంది. తల్లి సీతక్కకు నియోజకవర్గంలో విపరీతమైన క్రేజ్ ఉండటం కూడా సూర్యకు వ్యక్తమవుతోంది. ఇదంతా యువనేతకు కలిసొచ్చే అంశాలు కాగా, హస్తం పార్టీలో లెక్కకు మించి పెరుగు తున్న ఆశావాహుల సంఖ్య ఆందోళన కలిగి స్తోంది. ఇప్పటికే ఈ స్థానం నుంచి పోటీలో దిగేందుకు మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు, మాజీ జడ్పీ చైర్మన్ చందా లింగయ్య తనయుడు చందా సంతోష్, పాలెబోయిన శ్రీవాణి, బట్టా విజయ్ గాంధీ, ధనసరి సూర్యలు పక్కా ప్రణాళికలతో క్యాడర్ను సమాయత్తం చేసుకుంటున్నారు. ఎవరి వారు నియోజవర్గంలో ప్రచారం చేస్తున్నారు. పీసీసీ చేపట్టే కార్యక్రమాలతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, యువజన డిక్లరేషన్, రైతు డిక్లరేషన్ ను ప్రజలు తీసుకెళ్లడమే కాకుండా హాత్ సే హాత్ జోడో యాత్రలను చేపట్టారు. దీంతో పినపాక నియోజక వర్గంలోని కాంగ్రెస్‌లో ఎవరికివారే వెమునతీరే అన్నట్లుగా మారిపోయింది. అయితే కాంగ్రెస్ బలంగా ఉన్న ఈ నియోజకవర్గంలో అందరు కలిసి పనిచేస్తే కచ్చితంగా కాంగ్రెస్ కు రాబోయే ఎన్నికల్లో మరోసారి గెలిచే అవకాశాలుండోచ్చని చెబుతున్నారు. మరీ కాంగ్రెస్ నుంచి టిక్కెట్ తెచ్చుకునేవారేవ్వరో..? టిక్కెట్ కోసం ప్రయత్నం చేస్తున్న తల్లికొడుకు ఆశ నెరవేరుతుందో లేదో..? వేచి చూడాల్సిందే..?

